మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

ధర్నా చేస్తున్న రైతు కూలీ సంఘ నాయకులు

నకిరేకల్, జూన్ 16 : కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జపాలని, మారణహోమంపై సుప్రీంకోర్టు స్వతంత్ర న్యాయ కమిషన్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బొమ్మకంటి కొమరయ్య, రాష్ట్ర నాయకుడు గొల్లాల సైదులు, ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక నాయకుడు పల్స యాదగిరి, నాయకులు సైదులు, పిడిఎస్‌యు(విజృంభణ) రాష్ట్ర నాయకులు బెల్లి నాగరాజు, పల్లెబోయిన జాని, రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు బంటు రామలింగయ్య, భద్రయ్య, యానాల లింగారెడ్డి, మంగమ్మ, వెంకటేశ్, గిరి, భిక్షం, మహేశ్, రాజు పాల్గొన్నారు.

బస్‌పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

పెద్దవూర, జూన్ 16: ప్రభుత్వం ఆర్టీసీ బస్‌పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో పట్టణాలకు వెళ్లి చదువుకుంటున్నారని, ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలను పెంచడం ద్వారా విద్యార్థులపై భారం పడుతోందని అన్నారు. బస్‌పాస్ చార్జీల పెంపు పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడమేనన్నారు. పెంచిన బస్‌పాస్ చార్జీలను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సీపీఐ మండల కార్యదర్శిగా భిక్షంరెడ్డి

పెద్దవూర, జూన్ 16: సీపీఐ మండల అధ్యక్షుడిగా పులిచర్ల గ్రామానికి చెందిన గడ్డంపల్లి భిక్షంరెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా పోతునూరు గ్రామానికి చెందిన రొయ్య రాములును ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నరసింహారెడ్డి, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి దాతలు ముందుకురావాలి

వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో

త్రిపురారం, జూన్ 16: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎంఈవో రమావత రవినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని మాటూరు ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన ధానావత్ మహేందర్ రూ.16 వేల విలువగల వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. ఎంఈవో వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వాసు, చెన్నాయిపాలెం హెచ్‌ఎం సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లయ్య, కలకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జీవాల మృత్యువాతను నివారించాలి

మాట్లాడుతున్న పాండురంగారావు

మిర్యాలగూడ, జూన్ 16: మండలంలో అనేక జీవాలు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నాయని, వీటి మరణాలను నివారించాలని మట్టి మనిషి వేనేపల్లి పాండు రంగారావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పాడి గేదెలు, ఆవులు రహదారులపై వెళ్తుండడంతో వాహనాలు ఢీకొని మృత్యువాత పడుతున్నాయని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాడి పశువుకు ట్యాగ్ ఏర్పాటు చేయాలన్నారు. పశువులకు జీపీఎస్ ఏర్పాటు చేస్తే తప్పిపోయినా, దొంగలించబడినా వెతికి వెంటనే పట్టుకోవచ్చన్నారు. రహదారుల మీద జీవాలు రాకుండా నియంత్రించాలన్నారు. జీవాల కొమ్ములకు రేడియం స్టిక్కర్లు అంటించాలన్నారు. జీవాలను రోడ్ల మీదపైకి తీసుకొచ్చే యజమానులకు జరిమానా విధించాలని సూచించారు. సాయి, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నోటీసు బోర్డులపై ఫీజుల వివరాలు ప్రదర్శించాలి

నకిరేకల్, జూన్ 16 : జీవో1 ప్రకారం ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రైవేటు పాఠశాలలను నడపాలని, 2025 సంవత్సరానికి సంబంధించి ఫీజుల వివరాలను యాజమాన్యం గవర్నింగ్ బాడీ నిర్ణయించిన ప్రకారం నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఎంఈవో మేక నాగయ్య తెలిపారు. నిబంధనల ప్రకారం పాఠశాల పేర్లతో కూడిన పాఠ్యపుస్తకాలను, నోట్‌బుక్స్‌ను యాజమాన్యం విక్రయించొద్దని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడితే ఆధారాలను సేకరించి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

రైతులు దళారీలను నమ్మొద్దు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

మునుగోడు, జూన్ 16 : రైతులు దళారీలను నమ్మకుండా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని శాస్త్రీయంగా వ్యవసాయం చేయాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. సోమవారం కొంపల్లి రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఏఓ పద్మజ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన

నిడమనూరు, జూన్ 16 : పంటల సాగులో రైతాంగానికి అవగాహన కల్పించేందుకు రైతు నేస్తం కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని ఊట్కూరు గ్రామ రైతు వేదికలో నూతన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాల ద్వారా రైతులు మెరుగైన ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మునికృష్ణయ్య, నాయకులు ముంగి శివమారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, కొండా శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యాన అధికారి రిషిత, పంచాయతీ కార్యదర్శి మాధవీప్రియ, ఏఈఓ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్

ముంపు బాధితుల కోసం భూమి పరిశీలన

సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

కొండమల్లేపల్లి, జూన్ 16 : మండలంలోని పెండ్లిపాకల రిజర్వాయర్ సామర్థ్యం పెంపులో భాగంగా ముంపునకు గురవుతున్న గుడితండా, కారోబార్‌తండా రైతులకు ఆర్‌అండ్‌ఆర్ ప్రాజెక్టు కింద ఇండ్ల స్థలాల కోసం సోమవారం తహసీల్దార్ నరేందర్ ఆధ్వర్యంలో గుమ్మడవెల్లి పంచాయతీలో గల సర్వే నెంబర్ 86లో ప్రభుత్వ భూమిని సోమవారం సర్వే చేశారు. ముంపు బాధితులకు 35 ఎకరాల భూమి అవసరముందని తెలిపారు. ఎస్‌ఐ అజ్మీర రమేశ్, ఆర్‌ఐ శ్రీను, రెవెన్యూ సినియర్ అసిస్టెంట్ దయాకర్‌రెడ్డి, సర్వేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీలింగ్ భూములకు పట్టాపాస్ పుస్తకాలు అందించాలి

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎల్లారెడ్డిగూడెం రైతులు

నార్కట్‌పల్లి జూన్ 16: ఎల్లారెడ్డిగూడెంలో సీలింగ్ భూమి బాధితులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయాలని కోరుతూ నల్లగొండ ఆర్డీవో అశోక్‌రెడ్డికి సోమవారం రైతులు వినతి పత్రం అందజేశారు. ఎల్లారెడ్డిగూడెం శివారులో బలహీన వర్గాలకు అప్పటి ప్రభుత్వం భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమికి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కుమ్మరి శంకర్, గాదె నర్సింహ, దండు రవి, దండు నాగరాజు, శ్రీను, శంకర్, శంకరయ్య, సత్యనారాయణ, సైదులు, నవీన్, లింగయ్య, ఎల్లమ్మ, శంకర్, సత్తయ్య, రమేశ్, లింగయ్య, ఎల్లయ్య ఉన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం, జూన్ 16: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు 2025–26 సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్, సహాయ కోఆర్డినేటర్లు ఉమ్మడి సైదిరెడ్డి, మాలోతు దశరద్‌నాయక్ తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో అడ్మిషన్ల కోసం ఒరిజినల్ రికార్డు షీట్, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఫొటో, ఇంటర్ అడ్మిషన్ల కోసం పదో తరగతి పాస్ ఒరిజినల్ మెమో, ఒరిజినల్ టీసీ, కుల ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, ఫొటో సమర్పించాలని సూచించారు. ఇంటర్ కోర్సు ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9849573645, 8555917912లో సంప్రదించాలన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కంట్రోలర్

బ్యాగు అందజేస్తున్న కంట్రోలర్ చారి

నార్కట్‌పల్లి జూన్ 16: బస్సులో ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగును ఆమెకు అందజేసి ఆర్టీసీ కంట్రోలర్ చారి తన నిజాయితీని చాటుకున్నారు. సూర్యాపేట డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వెళ్తోంది. ప్రయాణికురాలు హైదరాబాద్‌లో ఎక్కి చిట్యాలలో దిగి తన బ్యాగును తీసుకోకుండా బస్సు దిగింది. ఈలోగా బస్టాండ్ నుంచి బస్సు వెళ్లిపోయింది. ప్రయాణికురాలు వెంటనే చిట్యాల కార్గో నిర్వాహకుడు దశరథకు తన బ్యాగును బస్సులో మర్చిపోయామని తెలిపారు. వెంటనే దశరథ నార్కట్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్న కంట్రోలర్ చారికి ఫోన్ చేసి వివరించారు. కంట్రోలర్ చారి బస్సు నుంచి బ్యాగును తీసుకొని భద్రపర్చారు. అక్కడికి చేరుకున్న ప్రయాణికురాలుకు ఆ బ్యాగును అప్పజెప్పారు. బాగులో తన రూ.6 వేల నగదు, విలువైన వస్తువులు దక్కాయని ప్రయాణికురాలు సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించాలి

నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

రామన్నపేట, జూన్16: గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొదించాలని జడ్పీ సీఈవో శోభరాణి తెలిపారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఇందిరమ్మ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

కంపసాగర్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్

త్రిపురారం, జూన్ 16: భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ గాజుల ప్రమీల అన్నారు. చివరి రోజు సోమవారం కంపసాగర్‌లో రైతులతో ఆమె మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరి భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అర్హులకు రేషన్‌కార్డులు అందుతాయని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఆర్‌ఐ బ్రహ్మదేవర సంతోష, జూనియర్ అసిస్టెంట్లు సంపత్, ముత్యమమ్మ, లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

విద్యార్థులకు బ్యాగుల అందజేత

చిట్యాల, జూన్ 16 : మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, యూని అడ్వయిజర్స్ సీఈవో కన్నెబోయిన బాలు సోమవా రం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బండ మోహన్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ, కన్నెబోయిన చంద్రయ్య, లక్ష్మమ్మ, రుద్రవరం సహదేవులు, శ్రీశైలం, కృష్ణయ్య, బొబ్బలి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు నర్రా నరేందర్‌రెడ్డి, గంగుల కృష్ణ, కొప్పుల ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

దవాఖానను పరిశీలిస్తున్న నాయకులు

రామన్నపేట, జూన్16: ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సీపీఎం జిలా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సీపీఎం ఆధ్వర్యంలో పరిశీలించారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం శిథిలావస్థుకు చేరి పెచ్చులూడి రోగుల మీద పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. దవాఖానలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు బల్గూరి అంజయ్య, కల్లూరి నగేశ్, నాగటి ఉపేందర్, బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ముమ్మర తనిఖీలు

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు

చండూరు, జూన్ 16: చండూరు మున్సిపాలిటీలో సోమవారం అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. చికెన్, మటన్, కిరాణం షాపుల్లో తనిఖీ చేశారు. చికెన్, మాంసం వ్యర్థాలను రోడ్లపై పారబోస్తున్నారనే ఫిర్యాదు మేరకు తనిఖీలు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని గుర్తించి ఒక్కొక్కరికి రూ.4 వేల జరిమానా విధించామని చెప్పారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వనిపాకలలో అంగన్‌వాడీ బాట

అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు

చిట్యాల, జూన్ 16 : మండలంలోని వనిపాకల గ్రామంలో సోమవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులందరికీ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ మేడి జానకమ్మ, ఏఎన్‌ఎం స్వప్న, ఆశలు నీరజ, లక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ అస్తిత్వాన్ని నలుదిశలా వ్యాప్తి చేసిన ఉద్యమకారుడు కేశవరావు జాదవ్

కేశవరావు జాదవ్ చిత్రపటానికి నివాళి

మిర్యాలగూడ, జూన్ 16: తెలంగాణ అస్తిత్వాన్ని నలుదిశలా భావజాల వ్యాప్తి చేసిన తొలి, మలిదశ ఉద్యమకారుడు కేశవరావు జాదవ్ అని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకుడు నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కేశవరావు జాదవ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో పీడిత ప్రజల హక్కుల కోసం ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి కేశవరావు జాదవ్ పోరుబాట పట్టారన్నారు.కార్యక్రమంలో డేగ వీటి, బీసం రామయ్య, కలిమెల నాగయ్య, భిక్షమయ్య, సుదర్శన్, మనోజ్, గురవయ్య, రాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మిర్యాలగూడ, జూన్ 16: రైతులు సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని షీటీం ఏఎస్ఐ తబిత అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రైతు వేదిక వద్ద రైతులకు సైబర్ నేరాలపై ఆమె అవగాహన కల్పించారు. కొందరు ఫోన్ చేసి రైతు భరోసా, రుణమాఫీ జరిగిందా లేదా అని అడిగి బ్యాంక్ ఖాతా నెంబర్లు అడిగితే ఇవ్వొద్దని తెలిపారు. ఖాతాలో డబ్బు జమ కాకుంటే నేరుగా వ్యవసాయశాఖ అధికారిని కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. హోంగార్డు రవీందర్, రైతులు ఉన్నారు.

మధ్యతరగతి కోసం తక్కువ ధరకు కార్లు

కారును ప్రారంభిస్తున్న వాణి

నల్లగొండ రూరల్, జూన్ 16 : మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా తక్కువ ధరతో కారును మార్కెట్లోకి తీసుకురావడం అభినందనీయమని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్‌లోని టాటా షోరూంలో నూతన కారును వీవీ సీవీఆర్‌ఏ సంస్థల చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వీవీ రాజేంద్ర ప్రసాద్, సిబ్బందితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీలర్ ప్రన్సిపల్ విక్రమ్ ఆదిత్య, టీఎస్‌ఎం ప్రవీణ్, సేల్స్ డీజీఎం శరత్ కుమార్, సర్వీస్ ఏజీఎం విజయ్ చందర్‌రెడ్డి, సేల్స్ మేనేజర్ యాకుబ్, ఏఓ సైదులు, టీలీడర్స్ రాకేశ్, రవీందర్, సతీశ్, నాగరాజు, సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.

గోపీనాయక్ మరణం బీఆర్‌ఎస్‌కు తీరని లోటు

మర్రిగూడ, జూన్ 16: మండలంలోని రాజపేట తండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు నున్సావత్ గోపీనాయక్(44) ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ప్రమాదవశాత్తు రోడ్డుపై పడి మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి గాంధీ దవాఖానకు చేరుకున్నారు. గోపీనాయక్ మృతదేహానికి పూలమాల వేసి భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం కూసుకుంట్ల మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌లో వివిధ హోదాల్లో పని చేసి పార్టీ పటిష్టానికి కృషి చేశారని గుర్తు చేశారు. మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకట రమణారెడ్డి, చెర్కు లింగంగౌడ్, మారగోని వెంకటయ్య యాదవ్, జంపాల జయప్రసాద్, నర్సింహ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

చందంపేట(దేవరకొండ), జూన్ 16 : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు సోమవారం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో హలో విద్యార్థి.. చలో బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అప్పం వీరయ్య, పొన్నం వెంకటేశ్, కానుగుల మోహన్, గడ్డం భిక్షమయ్య, ఎండి ఖాదర్‌బాబా, లక్ష్మణ్, హెచ్‌ఎం చేరుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

చెన్నకేశవులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నిడమనూరు, జూన్ 16 : పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రొబెషనరీ ఎస్ఐ నాగేందర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన పోలీసు అమరవీరుడు ఉన్నం చెన్నకేశవులు వర్ధంతిని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించారు. చెన్నకేశవులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య, ఏఎస్ఐలు జోజి, సీహెచ్ రమేశ్, చెన్నకేశవ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, ఉన్నం ఉషాకిరణ్, విజయభాస్కర్, బొల్లం శ్రీనివాస్ యాదవ్, ఎదుళ్ల వినీల్‌రెడ్డి, షహీద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సమాజ్ మండల అధ్యక్షుడిగా ఆంజనేయులు యాదవ్

నియామకపత్రం అందుకుంటున్న ఆంజనేయులు యాదవ్

పెద్దవూర, జూన్ 16: బీసీ సమాజ్ మండల అధ్యక్షుడిగా పల్లెబోయిన ఆంజనేయులు యాదవ్ నియమితులయ్యారు. సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ మండలంలో బీసీల ఐక్యతకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసి సంఘం జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి చంద్రశేఖర్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FOR SALE

★ సూర్యాపేట పాత మెయిన్ రోడ్డులో 600 చ||గజాల నాగేంద్ర కిరాణం, శ్రీనివాసు అపరాల షాపు వెనుక Sale / Development చేయుటకు గలదు. సంప్ర : 9848948440

PLOT FOR SALE

★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777625, 9182777635		దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	చౌటుప్పల్: 9182777638

రైతుల మేలు కోసమే రైతు నేస్తం

సీఎం వీడియో కాన్ఫరెన్స్ దృశ్యం

నకిరేకల్, జూన్ 16: రైతుల మేలు కోసమే రైతునేస్తం కార్యక్ర మం అమలు చేస్తున్న ట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను సోమవారం నకిరేకల్‌తో పాటు చందుపట్ల రైతువేదికల్లో రైతులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ జమీరొద్దీన్, ఏవో జానిమియా, ఏఈవోలు హిదయాతుల్లా, మోపిన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

రామగిరి, జూన్ 16: ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. జిల్లాలోని జనరల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో 7,617 మంది హాజరు కాగా 5,196 ఉత్తీర్ణత సాధించారని, 68.22 శాతం ఫలితాలు వచ్చినట్లు డీఐఈవో దస్రూనాయక్ వెల్లడించారు. ద్వితీయ సంవత్సరంలో 3,771 మంది హాజరు కాగా 2,537 మంది ఉత్తీర్ణత సాధించగా 67.28 శాతం ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమ సంవత్సరంలో 925 మందికి 641 మంది ఉత్తీర్ణత సాధించగా 69.03 శాతం, ద్వితీయ సంవత్సరంలో 657 మందికి 402 మంది ఉత్తీర్ణత సాధించగా 61.19 శాతం ఫలితాలు వచ్చాయని చెప్పారు. మార్చిలో జరిగి పబ్లిక్ పరీక్షలకంటే సప్లమెంటరీలో మెరుగైన ఫలితాలు వచ్చినట్లు డీఐఈవో తెలిపారు.

ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలి

మాట్లాడుతున్న అయిలయ్య

కట్టంగూర్, జూన్ 16 : కేంద్ర ప్రభుత్వం ఆహార భద్ర చట్టాన్ని అమలు చేసి కార్మికులకు కనీస వేతనం అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నాయి అయిలయ్య అన్నారు. కట్టంగూర్‌లో సోమవారం అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి రూ.2.5 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 కనీస వేతనం అందించాలని, పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన వెంకులు, జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కుమారస్వామి, బక్క బుచ్చి రాములు, డెంకెట లింగయ్య, మర్రి బక్కయ్య, అంజయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పీజీ కళాశాలలో నాణ్యమైన విద్య అందించాలి

రామగిరి, జూన్ 16: ఎంజీయూతో పాటు అనుబంద పీజీ కళాశాలలో విద్యార్థులను మారుతున్న కాలానికి అనుగుణంగా నాణ్యమైన విద్య అందించాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. సోమవారం ఆర్ట్స్ బ్లాక్ సమావేశ మందిరంలో వర్సిటీ, అనుబంద పీజీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి 75 శాతం హాజరు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని ఆదేశించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, మెంటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవాలన్నారు. సమావేశంలో ఆడిట్ సెట్ డైరెక్టర్ ప్రశాంతి, అసిస్టెంట్ డైరెక్టర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

కరపత్రం ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్

రామగిరి, జూన్ 16: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ నెల 21న ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో యోగా దినోత్స పోస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. నిర్వాహకులు భాతర్ స్వాభిమాన్ ట్రస్టు అధ్యక్షుడు నాగుపల్లి శ్యాంసుందర్ మాట్లాడుతూ శివాజీ నగర్‌లోని ఎంవీఆర్ పాఠశాలలో జరిగే కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు కరుణాకర్ గురూజీ, వెంకటేశ్వర్లు, కంది భజరంగ్ ప్రసాద్, జినుగు జ్యోతి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న బాల్య మిత్రులు

నార్కట్‌పల్లి జూన్ 16: మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన మెరుపుల ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన పదో తరగతి చదువుకున్న బాల్య మిత్రులు రూ.55 వేలు, ఇంటర్ విద్యార్థులు రూ.30 వేలు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.